# గాజుబొమ్మ



కన్నెపల్లి కామేశ్వరి

...ంచి చూస్తున్నాడు.
... మేఘాలు క్రమ్ము
....
... ఉరుములు.
...సేపట్లో వర్షం పడచ్చు.
... ప్రారంభించిన వర్షం
...ఆగిపోనూవచ్చు, లేదా పెను
...ముగా మారి ప్రళయ భీభత్సాన్ని
...సృష్టించనూవచ్చు.

ఏది ఎందుకు జరుగుతుందో తెలియని స్థితి.

నాగావళి ఇప్పటికే ఒడ్లు విరుచుకు పారుతోందట. ఈ వర్షం కొత్త ప్రోత్సాహమిస్తే ఊరంతా తుడిచి పెట్టుందేమో!

అలా జరిగితే ఎలాగుంటుంది?

తను కూడా వరదలో కొట్టుకుపోతూ, ప్రాణభయంతో విలవిల లాడతాడా?— ఒకవేళ చచ్చిపోతే!

పోతేపోనీ–అక్కడితో కథ సమాప్తమవుతుంది.

కనీసం వచ్చే జన్మలోనైనా ఈ ఒంటరితనం దూరమవుతుంది.

ప్రపంచంలో అన్నిటికంటే భయంకరమైనవి ఒంటరితనం, ప్రేమరాహిత్యం.

మనసు నిండా నిరాశ పేరుకుపోయింది.

దీన్ని తుడిచిపెట్టడం ఈ జన్మకిక సాధ్యంకాదు.

"మేష్టారూ...." అన్న కేకతో ఉలిక్కిపడ్డాడు చిరంజీవి.

తాత్కాలికంగా తన పిచ్చి ఆలోచనలకి స్వస్తిచెప్పి తలుపు తెరిచేడు.

గిరిబాబు - జారిపోతున్న నిక్కరు లాక్కుంటూ.

"మేష్టారూ-ఈపూట బడికి రానండీ-మా పశువులశాల పడిపోయింది. మా నాన్న చెప్పమన్నారండీ...."

చిరంజీవి అనుమతికోసం చూస్తున్నాడు గిరిబాబు.

"సరేలే, వెళ్ళరా...."

గిరిబాబు వెళ్ళిపోయాడు.

తలుపు వెయ్యడంతోనే తలపుల్లో విరాళ.

ప్రపంచంలో అందరూ తమకున్నంతలో ఎంత సుఖపడుతున్నారు! తన బ్రతుకెందుకిలా తగలబడింది?

ఈ లోపం ఎవరిది?

తనదా?-తన జీవితాన్నిలా శాసిస్తున్న దేవునిదా?

తన పుట్టుకే అపశృతి.

అక్క పుట్టిన పద్దెనిమిదేళ్ళకి, అక్కకి పెళ్ళయిన ఆర్నెళ్లకి అమ్మ కడుపున పడ్డాడు.

జన్మనిచ్చిన తల్లి తన జన్మలోనే మరోదారి వెతుక్కుంది.

నిస్సహాయుడైన తండ్రి ఏంచేయ్యగలిగేడు??

కారు చీకట్లో కాంతిపుంజంలా అక్కా, బావా తన నాదుకోకపోతే తన ముప్ఫైఏళ్ళ జీవితం మూడోనాడే ముగిసేది.

అలా జరిగినా బావుండేది.

ఈ బాధలు, విరాళా, నిముష నిముషం తన పోయేవి.

దారం తెగిన గాలిప తెలియని తన బ్రతుకు కదలిపోతోంది—ఎటు

తనకి జ్ఞానం వ కూడా దూరమయ్యాడు

అక్కా, బావల మొక్కలా పెరిగేడు.

నిర్దయుడైన భగ కాస్తో కూస్తో దయకు నిదర్శనంగా అక్కా తలగలేదు.

అందుచేత తన జరగలేదు.

ఛ, ఎంత నిక్కు న్నాయి ఆలోచనలు!

మనిషి స్వార్థం ఎం నది!!

తనవింత ప్రయోజ దిద్దిన అక్కా, బావల గురి తలపు.

అందుకే తనలాటి నికృష్టుడికి ఆపాటి అదృష్టం కూడా తగదనేమో వాళ్ళిద్దర్నీ ఒకేసారి తనలో కలుపుకున్నాడు భగవంతుడు.

ఆరోజు-భయంకరమైన రోజు!!

అప్పుడే అక్కా, బావలకి ఉత్తరం ముగించేడు తను - ఇళ్ళు దొరికిందనీ, ఇద్దర్నీ ఒకసారి రమ్మనీ.

ట సైకిల్ బెల్ గణగణ

ఎదురుగా పోస్ట్‌మెన్.

సంతకం చెయ్యండి,"

గితం అందించేరు. గుండె

ంది.

ని ధైర్యాన్ని కూడ

బావా-ఇద్దరూ పడవ

చనిపోయారు. వారి

్వధీనపరచుకోవలెను -

రిగింది.

నుసగ్గా కనిపిస్తుండగా

ఈ ఘోరం?

ది??

కల్గించని నమ్మకం

ద్దర్నీ తనలో కలుపు

??

నవన్నీ యాంత్రికంగా జరిగి

యి.

సింహాద్రి చెప్పేడు - శ్రీ కూర్మం యాత్రకని ఊళ్ళో చాలామంది బయల్దే రారట-వాళ్ళతోపాటు అక్కా, బావాను. వాళ్ళు బయల్దేరకూడదనుకుండూనే చుట్టు ప్రక్కల వారి ప్రోద్బలంతో బయల్దేరే రట. మొదటి పడవలో జనం నిండిపో యారట. రెండవ పడవలో వీళ్ళిద్దరే తమ ఊరివారట. చూస్తుండగానే అంతా జరిగిపోయింది. మధ్యలోకి వెళ్ళేసరికి పడవజరిగిందట. అందరూ హాహాకారాలు చేస్తుండగానే మునిగిపోయిందట.

ఇది చెబుతూ సింహాద్రి భోరున ఏడ్చాడు.

పడవ ఎక్కకముందు అక్క అందట బావతో, "చిరంజీవి కూడా మనతో ఉంటే ఎంత బాగుండును-" అని.

బహుశా తన మృత్యువుని ముందు గానే తెల్సుకోగల్గిందేమో ఆమె.

బావ నవ్వుతూ అన్నాడట, "చిరంజీవికదా-మనతోపాటు ఎందుకులే, బండెడు బ్రతుకు ముందుఉండగా-"

సింహాద్రి నోట ఆ మాటలువింటుంటే గుండె తరుక్కుపోయింది. ఆపుకుందా మన్నా ఆగని కన్నీరు.


ఎక్కిళ్ళు, ఎగిసిపడే గుండెలు, గతపుటాలో చవల మధ్య ఎన్ని రాత్రులు, ఎన్ని పగళ్ళు గడిచాయో.

అక్కా, బావ తనకు మిగిల్చిన ఇల్లు అమ్మేసి ఆ ఊరితో బంధాన్ని పూర్తిగా త్రుంచేసుకున్నాడు.

మనిషి బాహ్యబంధాల్ని త్రుంచు కోగలడేమో, అంతరంగ మధనాన్ని ఆపగలడా??

క్షణక్షణమూ విచలితుణ్ణి చేసే భయం కర గతాన్ని విస్మరించగలడా??

అందుకే మానవ జీవితం పరమ ఉత్కృష్టమైనదీ, పరమ నీచమైనదీ.




భాషా, భావమూ, జ్ఞాపకం త్రివేణి సంగమంలా నరనరాల్లోనూ ఉరకలేస్తుంటే వాటి నాపే శక్తి ఏ శక్తికీ లేదు. మృత్యువుకి తప్ప.

తన జీవితంలో వసంతాలు లేవు.

తన బ్రతుకులో పూల తోటలు లేవు.

గుర్తించుకోదగ్గ తియ్యని జ్ఞాపకాలు లేనే లేవు.

యాంత్రికమైన జీవితం.

అన్నీ చేదు గురుతులే.

తొలినుండి విషాదాన్నే పలికించే వీణ సరి క్రొత్తగా అహ్లాదాన్ని మీటుతుందా–అది సాధ్యమా?

మళ్ళీ తలుపు తట్టిన చప్పుడు.

ఈ మా రు మల్లిఖార్జునం – తోటి ఉపాధ్యాయుడు.

"ఏం చేస్తున్నావు గురూ?"

"................"

"ఈ వాన తుఫానుక్రింద మారుతుందట. రెండ్రోజులపాటు ఈ ప్రాంతంలో స్కూళ్ళు, ఆఫీసులు మూసెయ్యమని కలెక్టరుగారు ఆదేశించారట."

"................"

బెస్తవాడ మునిగిపోవచ్చునట. వాళ్ళంతా శివకోవెల్లోకిచేరుకున్నారు ఏరు కొద్దికొద్దిగా ఊరివైపు ప్రవహిస్తోందిట– అందరూ వెళ్తున్నారు. నువ్వు వస్తావా–?"

"................"

"సరే, ఏదో పరధ్యానంలో ఉన్నట్టున్నావ్. నేను వెళ్తున్నా, తలుపేసుకో–" అంటూ వెళ్ళబోయినవాడు వెనక్కి తిరిగి, "పాపం, సుందరామయ్యగారు ఎంత అవస్థపడ్తున్నారో! ఈరోజే కూతురి పెళ్ళి. ఇంతవరకు మగపెళ్ళివారు రాలేదట–అయినా పిచ్చిగానీ, ఈ తుఫానులో ఎలా వస్తార్లే–"

మల్లిఖార్జునం వెళ్ళిపోయేక మళ్ళీ ఒంటరితనం కొండచిలువలా చుట్టేస్తోంది.

అందరిలా తనెందుకు చొరవగా బ్రతకలేడు?

ఇది తనకై తాను గీసుకున్న గిరి కదూ!

సుందరామయ్యగారి కూతురి పెళ్ళి ఆగిపోతుందా!

ఆగిపోనీ - ప్రపంచంలో అందరి పెళ్ళిళ్లూ ఆగిపోనీ....

ఛఛ–మళ్ళీ వికృతపుటూహలు.

మనిషిచేత దెబ్బతిన్న పులి నరమాంస భక్షకిలా మారుతుంది–సంఘం చేతిలో దెబ్బతిన్న మనిషి ఏమవుతాడు?

పులి–పశువు. జ్ఞానవిహీన.

కానీ తను?? జ్ఞానమున్న పశువు.

ఇంకా చెప్పాలంటే అంతకన్నా క్షుద్రజీవి.

దూరాన ఎవరో ఏడుస్తున్నట్టు మంగళ వాద్యాలు వినిపిస్తున్నాయి సన్నగా.

విషాదం–అంతా విషాదమే.

గుండెల్లో కరడుగట్టింది.

ఆరేళ్ళ క్రితం....ఇలాగే తన పెళ్ళికి మంగళ వాయిద్యాలు, మామిడాకు తోరణాలు, ఆకాశమంత కాంతిపోయినా ముచ్చటైన పందిరి, రంగుకాగితాల్తో.

ఏమయింది చివరికి?

తన జీవితంలో మరో అపశ్రుతి.

అక్క ఉత్తరం చూసి ఎంత మురిసిపోయాడు తను? పిల్ల బుద్ధిమంతురాలు, పనివంతురాలనీ, అందాల బరిణె, అనువైన అమ్మాయనీ.

ఎన్ని ఊహించుకున్నాడు!

అక్క వేళాకోళమాడింది అప్పుడే దిగిన తనతో – "చిన్నా! పెళ్ళయ్యేక మమ్మల్ని మర్చిపోతావు కాబోలు–నీ శ్రీమతి తళుకుబెళుకుల్లో కరిగి...."

మనసు చివుక్కుమంది. విషాదం ధ్వనించింది అంతరంగంలో.

"ఏవిటక్కా ఆ మాటలు? తల్లి, తండ్రిలా పెంచిన మిమ్మల్నా మర్చిపోయేది? అంత దౌర్భాగ్యుణ్ణా నేను?"

తన హృదయపు లోతుల్లోంచి పెల్లుబికిన ఆ మాట అక్కని కదిల్చింది కాబోలు. తల విమురుతూ అంది, "లేదురా–నువ్వు అందరిలాంటి వాడివి కాదు. చూపులు కూడా అక్కర్లేదంటూ నామీద గౌరవంతో పెళ్ళికి ఒప్పుకున్నావు. నీ నమ్మకాన్ని, నీ గౌరవాన్ని కాదనలేన్రా చిన్నా!"

ఎందుకో ఆ సమయంలో తనకు ఏడుపొచ్చింది.

కన్నీళ్ళు అప్రయత్నంగా జారిపో తున్నాయి చెక్కిళ్ళమీదుగా.

అక్క కూడా చాటుగా కళ్ళు తుడుచుకుంది

తరువాత - మంగళ వాద్యాలమధ్య తనని పెళ్ళికొడుకుగా అలంకరించింది.

ఎందుకో తెలియని గుబులు.

ఒక్కసారి ఆమెని చూడగలిగితే- అక్కనడిగితే?

అక్క ఏమనుకుంటుందో?

అయినా మరో ఇరవై నాలుగ్గంటల్లో తన జీవితాన్ని పంచుకోబోయే భాగ స్వామిని రాబోతోంటే ఈ చిన్న కోరిక ఎందుకో!

తెల్లారితే పెళ్ళి.

మనిషి జీవితంలో అసలు మలుపు.

స్త్రీకైనా, పురుషునికైనా జీవితంలో మరుపురాని మధురానుభూతిని ప్రసాదించే చక్కని శుభ ఘడియ.

ఎంత ప్రయత్నించినా నిద్రపట్టలేదు.

ఏవేవో ఆలోచనలు.

తూర్పుదిక్కు ఎర్రబారుతుండగా కలత నిద్ర.

నిద్రలో కల.

పొగరుబోతు దున్న తనను వెంట బడ్తున్నట్టు, తను దాని కొమ్ముల కి చేరువయినట్టు.

ఉలిక్కిపడి లేచాడు.

ఎందుకీ భయంకర స్వప్నం?-మరి నిద్రపట్టనే లేదు.

కాస్సేపటికి భళ్ళున తెల్లారింది-తన బ్రతుకులా!

పెళ్ళికూతురు కన్పించడం లేదట.

అంతా గోలగోలగా ఉంది.

నలుగురూ నాలుగువైపులా పరిగెత్తేరు.

నూతులు, చెరువులు, తోటలు, తోపులు అన్నీ గాలించేరు.

ఫలితం శూన్యం.

పెండ్లికొచ్చినవాళ్ళంతా ఒక్కొక్క రిగా వెళ్ళిపోతుంటే తన కేదో కలగంటు న్నట్లుంది - ఎవరి పెళ్ళికో వెళ్ళిన చుట్టంలా ఉంది. అక్క గది తలుపులు వేసికుంది.

బావ కుర్చీలో నిస్సహాయంగా కూల బడ్డాడు. "ఇలా జరుగుతుందనుకోలేదు- ఇలా జరుగుతుందనుకోలేదు." పదే పదే అవే పదాలు.

ప్రక్కింట్లో పెళ్ళికూతురు తల్లి కాబోలు గుండెలు బాదుకొని ఏడుస్తోంది

విచిత్రం-తనకేమీ అన్పించలేదు.

గుండెల్లో స్పందన లేదు-కరడు గట్టిందేమో!

మర్నాడే తిరుగు ప్రయాణం. స్కూల్లో జాయినవుతుంటే తోటి ఉపా ధ్యాయులు వింతగా చూసేరు కొటుక చెదరని తనకళ్ళవైపు.

కొందరు చాటుగా నవ్వుకున్నారు సంగతి తెల్సి.

కొందరు సానుభూతి కురిపించేరు కోరకపోయినా!

ఆ సానుభూతి ఎంత పదునైనది! తన గుండెని ఎంతగా కోసింది!!

ఆ తరువాత ఎన్నో సంబంధాలు చూసేరు అక్కా, బావా.

తనకీ జన్మలో పెళ్ళి అక్కర్లేదని ఖండించి చెప్పేడు.

వాళ్ళు విస్తుపోయేరు.

జీవితంలో ఇంతకన్నా తిరస్కృతి ఏముంటుంది?

తనలో ఏ లోపాన్ని చూసి, తనతో జీవితాన్ని పంచుకోడానికి ఇష్టంలేక వెళ్ళిపోయిందో ఆ రక్కసి-

పోతూ మరింత ఒంటరితనాన్ని, నైరాశ్యాన్ని నింపింది.

ఆనాటినుండి ఎవరి పెళ్ళి వార్త వినినా చేదుగా ఉంటోంది.

మంగళవాయిద్యాలు కొంచెం దగ్గరగా వినిపిస్తున్నాయి.

బయట సన్నగా జల్లు ప్రారంభమయింది.

"వానా వానా వల్లప్పా - వానలు కురిసే చెల్లప్పా.

తిరుగూ తిరుగూ తిమ్మప్పా-తిరగాలేనే చుక్కప్పా...."

రంగుల రాట్నంలా వానలో తడుస్తూ గిర్రున తిరుగుతున్నారు పిల్లలు.

ప్రకృతి వాళ్ళలో పారవశ్యాన్ని నింపింది.

తనలో—? శూన్యం, జడత్వం.

ఈ మానసిక వైపరీత్యం తనొక్కడికేనా?

ఈ జీవితమిలా సాగిపోవలసిందేనా?

తల దిమ్మెక్కిపోతోంది ఆలోచనలతో.

కణతలు బద్దలవుతున్నట్లనిపిస్తోంది.

'లేదు. ఈ మురికి జీవితానికి ఈ నాటితో స్వస్తి చెప్పాలి. క్రొత్త జీవితానికి బాటలు వేసికోవాలి. చేతకాక సంఘాన్ని, దైవాన్ని విమర్శించికూడదు. అది నేరం.

అవును-ఇన్నాళ్లూ తను మూర్ఖుడిలా ప్రవర్తించేడు.

ఒంటరితనాన్ని చేజేతులా ఆహ్వానించేడు.

గత రెండేళ్ళుగా ఏ నిర్ణయమూ తీసికోలేక సతమతవుతున్నాడు.

ఈరోజు చెప్పేయ్యాలి-సుమతితో

ఆమె కిష్టమైతే సహజీవనం సాగిద్దామని.

తనతో మాట్లాడేప్పుడు ఆమె కళ్ళలో ఎంత మెరుపు.

సంఘం ఏమంటుంది? ఏమన్నా బాధ లేదు.

మరి సుమతి?—సంతోషంతో ఒప్పుకుంటుంది.

బొట్టు లేక వెలవెలబోతున్న ఆ ముఖాన కళ్యాణ తిలకం దిద్దాలి స్వహస్తాలతో.

ఆలంబనలేక సోలిపోతున్న ఆ తీగకి బాసటగా నిలవాలి. తమ జీవితాలు లతల్లా పెనవేసుకుపోవాలి.

దృఢనిశ్చయానికి వచ్చినట్టు కళ్ళలో వెలిగే వింతకాంతి స్పష్టంచేస్తోంది.

ఇప్పుడు మనసు తేలిగ్గా ఉంది.

బయట కుండపోతగా వాన కురుస్తోంది. ప్రళయగర్జనలతో ఆకాశం దద్దరిల్లి పోతోంది. తనలో పేరుకున్న ఈ నైరాశ్యం ఈ వరదలో ప్రక్షాళితమవ్వాలి. ప్రళయగర్జనలు ప్రణయ ధ్వనులు విన్పించాలి.

వడివడిగాలేచి బట్టలు కట్టుకున్నాడు చిరంజీవి. ఎండి బీటలువారిన తన గుండెల్లో చిరుజల్లు కురిపించింది సుమతి. అజ్ఞాతంగా మనసు ఆమెని కోరినా తనే మందలించాడు ఇన్నాళ్లూ.

తనతోపాటే పనిచేస్తున్న సుమతిని గత రెండేళ్ళుగా చూస్తున్నాడు. ఆమె ప్రవర్తనలో ఏలోపమూ లేదు.

విధి ఆమెతో ఆడుకుంది — గత జీవితానికి గుర్తుగా అయిదేళ్ళ బాలుని మిగిల్చిపోయాడు ఆమె తొలిభర్త.

వాణ్ణి తన స్వంతకొడుకులా చూడ గలిగితే సుమతి ఈ పెళ్ళి కాదనదు. ఆమెకి మాత్రం ఏమంత వయసు మించి పోయిందని!



కోరికలు గుసగుసలాడే తరుణంలో బొట్టు చెరిగిపోయింది పాపం!

తను ఆమె జీవితాన్ని సరిదిద్దాలి.

తన బ్రతుకు పండించుకోవాలి...

ఇంటికి తాళంవేసి సుమతి ఇంటివైపు నడిచేడు చిరంజీవి. గొడుగు ఏమాత్రమూ రక్షణ ఈయలేకపోతోంది.

చెప్పులు అప్పుడప్పుడూ జారిపో తున్నాయి.

రోడ్లమీద నరసంచారం లేదు.

సుమతి ఇల్లు దగ్గరయ్యేకొలదీ అడుగులు తడబడుతున్నాయి. చెప్పలేని ఉద్వేగంతో గుండె విపరీతంగా కొట్టుకుంటోంది.

'సుమతీ - సుమతీ' పిచ్చిగా ఆక్రో శిస్తోంది మనసు.

గట్టిగా నెట్టగానే తలుపుతెరుచుకుంది.

బాబుకి అన్నం కలిపి తినిపిస్తోంది సుమతి.

ఎర్రబారిన కళ్లతో, నీరుకారుతున్న బట్టల్తో పిచ్చివాడిలా దూసుకొస్తున్న చిరంజీవిని ఆశ్చర్యంతో చూసింది.

"రండీ-ఇలా కూచోండి - ఏమిటిలా తడిసిపోయారు...." అంటూ అప్రయత్నంగా తన చీరచెరగుతో అతని తల తుడిచింది.

విడిచిపెడితే ఎక్కడ జారిపోతుందో నన్నట్లు ఆమెని పొదవిపట్టుకున్నాడు చిరంజీవి.

"సుమతీ - సుమతీ — నువ్వు నాక్కావాలి." పిచ్చివాడిలా గొణుగుతున్నాడు.

సుమతి వదలించుకుంది, "ఛ- ఏమిటిలా పిల్లాడిలా? బాబు చూస్తున్నాడు..."

సిగ్గుతో తలదించుకున్నాడు.

తన హృదయాన్ని ఆమె ముందు పరచేడు.

తన పుట్టుక, పెళ్లితతగం, అక్కాబావల అనురాగం, వారి ఆకస్మిక మరణం జీవితంపట్ల అప్పటివరకు తన దృక్పథం కథలా చెప్పుకొచ్చేడు.

సుమతి శ్రద్ధగా వింటోంది.

మనసు చిక్కబట్టుకుని చివరగా చెప్పేడు, "సుమతీ - నేను పుట్టుకతోనే దురదృష్టవంతుణ్ణి. నా అనేవాళ్లెవరూ లేని ఏకాకిని. ఒంటరితనం నా ధైర్యాన్ని మ్రింగేస్తోంది. నువ్వనుగ్రహిస్తే మనిద్దరం పెళ్లిచేసుకుందాం. నీ బాబుని నాస్వంత కొడుకులా చూసుకుంటాను."

దెబ్బతిన్న పక్షిలా చూసింది సుమతి.

ఆమె జవాబుకోసం ఎదురుచూస్తూ, ఆమె మొహంలో భావాలు చదవడానికి ప్రయత్నిస్తున్నాడు చిరంజీవి.

ఆమెకళ్లు శ్రావణమేఘాల్లా వర్షిస్తున్నాయి.

ఒలువెల్లా వణికిపోతోంది. ఆ వణుకులో స్వరం కంపిస్తోంది.


"లేదు చిరంజీవీ- నాకా ఆలోచనే లేదు. నేను ఎవర్నీ పెళ్లిచేసుకోలేను. నన్నిలా బ్రతకనీ-"

"ఎందుకని సుమతీ? నామీద నమ్మకం లేదా? నేనంటే ఇష్టం లేదా??"

కరిగిపోతున్న మనసు కుదుటబెడ్తూ చెప్పింది సుమతి, "నేను, నేనో గాజు బొమ్మని చిరంజీవీ! దాంపత్యానికి పనికి రాను. నన్ను అంతర్గతంగా పీడిస్తున్న భయంకర వ్యాధి మరికొన్నాళ్లలో బాబుని ఒంటరివాణ్ణి చేస్తుంది. అప్పుడు .... అప్పుడు నామీద జాలివుంటే బాబుని మాత్రం పెంచు...." వేటగాడు తరిమిన లేడిపిల్లలా తన గదిలోకి పరిగెత్తింది.

తలుపులు మూసుకున్నాయి.

మూసుకున్న తలుపులవంక నిరాశగా చూసి రోడ్డెక్కాడు చిరంజీవి.




తనకీపాటి అదృష్టం కూడా లేదు.

తిరిగి అదే జీవితం-అదే ఒంటరితనం

సుమతి వెక్కి వెక్కి ఏడుస్తోంది తన గదిలో. మూగగా రోదిస్తోంది ఆమె హృదయం.

"నీ కెలా చెప్పను చిరంజీవీ— ఎలా చెప్పను !

"ఆరేళ్ల క్రితం నీతో జీవితాన్ని పంచుకునే అదృష్టంలేక పెళ్లిపీటల మీద పారిపోయిన దురదృష్టవంతురాల్ని నేనేనని. నీ జీవితంలో నిరాశా, విస్పృహ నింపింది నేనేనని.

నీగురించి ఎన్ని కలలుకన్నాను.ఎన్ని గాలిమేడలు కట్టుకున్నాను. కలలు కల్లలయాయి. గాలిమేడలు గాలిలో కల్సిపోయాయి. అపుడు - ఒక్కరోజు ముందుగా నువ్వొచ్చిఉంటే నా కలలు పండేవి చిరంజీవి- అవును నిజం !

పెళ్ళికూతురి ముస్తాబులో మీ ఇంటికి వెళ్ళేను పిన్ని ఆశీర్వచనంకోసం. పిన్ని అంటే మీ అక్కయ్య, ఇంట్లో లేదు. పేరంటానికి వెళ్ళింది.

బాబాయి నన్ను చూసి ముచ్చటపడ్డారు.

తల నిమిరేరు. బుగ్గలు పుణికేరు. ఆ తరువాత- తరువాత, మరి చెప్పలేను చిరంజీవీ !

నాజీవితం బుగ్గిపాలయింది. ఇన్నాళ్ల నీకోసం దాచిన పరువం పరాయివాళ్ళు దోచుకున్నారు.

ఈ ఎంగిలిశరీరాన్ని నీ కర్పించలేక పారిపోయేను. నీ దృష్టిలో నేనొక పాతకిని- ఒప్పుకుంటాను. ఇంతకాలం భర్త లేక బిడ్డని కన్నందుకు నింద భరించేను. అంతకన్నా భయంకరమైన ఈ నిజాన్ని భరిస్తున్నాను. ఈ నిజం నా జీవితాన్ని దహిస్తోంది-దహించనీ! ఒద్దు-ఈ నిజం నీకు చెప్పి చనిపోయిన వాళ్లని చెడ్డగా చిత్రించలేను. ఒద్దు-ఒద్దు చిరంజీవీ-నేను నీకు అక్కనో, చెల్లెలినో- అవగలను — భార్యని మాత్రంకాలేను- కాలేను చిరంజీవీ...."

సుమతి భోరున ఏడుస్తూనే ఉంది.

———